# రొంపిచర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, సెప్టెంబర్ 27;**

మాచవరం గ్రామం సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నా యొక్క ముఖ్య ఉద్దేశం రొంపిచర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, రైతుల్ని వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని, నిత్యావసర వస్తువుల రేట్లు ఆకాశానికి అంటుతూ ఉన్నాయి. నిత్యావసర వస్తువుల రేట్లు తగ్గించాలని ధర్నా చేయడం జరిగింది. ప్రధానంగా రొంపిచర్ల మండలంలో వ్యవసాయం నాగార్జునసాగర్ నీటి వల్లనే ఇక్కడ పంటలు పండిస్తారు. ఈ సంవత్సరం ఇంతవరకు కాలువలకు నీరు వదలనందున ఇంతవరకు ఏ పొలంలో కూడా పైర్ లేదు, పశువుల మేతకు మాత్రం మొత్తం మీద ఒక అయిదు శాతం పొలాన్ని వినియోగించి ఉంటారు, ఎక్కడా కూడా రొంపిచర్ల మండలంలోని పొలాల్లో పైర్లు లేనందున రొంపిచర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి. అలాగే ప్రతి రైతుకు ఎకరాకు 20 వేల రూపాయలు చొప్పున కరువు భత్యం ప్రభుత్వం వెంటనే చెల్లించాలి. వ్యవసాయ కార్మికులు వలసలు వెళ్లకుండా ఉపాధి హామీ పథకాన్ని పొడిగించి రోజుకు 700 రూపాయలు చొప్పున భత్యంగా చెల్లించాలి. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలి. రాబోయే కాలంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను చట్టబద్ధం చేయాలి. ప్రభుత్వం ధర నిర్ణయించిన తర్వాత రైతుల దగ్గర నుంచి తక్కువ రేట్లకు కొంటున్నటువంటి వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ధర్నా చేయడం జరిగింది. వినతి పత్రాన్ని సచివాలయం అధికారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట రైతు సంఘం ఏరియా అధ్యక్షులు సిహెచ్ సత్యనారాయణ రాజు, రైతు సంఘం రొంపిచర్ల మండల నాయకులు రోడ్డ అంజిరెడ్డి, తన్నీరు వెంకట కోటయ్య, ఉపసత్తి నాగరాజు, కొండారు వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రైతులు, రైతు కూలీలు తదితరులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# చింతలపూడిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 100 మంది జనసేన పార్టీలో జాయిన్



**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్27**



చింతలపూడి నగర పంచాయతీ ఎన్నికల సన్నాహ సమావేశం జనసేన నియోజకవర్గ కన్వీనర్ మేక ఈశ్వరయ్య ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి.శ్రీనివాస్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హాజరయ్యారు.

ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ధర్మం పాటిస్తూ మనం గెలవగలిగే సత్తా ఉన్న చోట మాత్రమే పోటీ చేసి, టిడిపి, బిజెపి బలమున్నచోట వారికి తప్పనిసరిగా జనసేన పార్టీ సహకరిస్తుందని అన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ రెండున్నర సంవత్సరాలలో వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి,కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన 100 మంది జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు కరాటం. సాయి, చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ చీదరాల.దుర్గా పార్వతి మధు బాబు, జనసేన చింతలపూడి మండల పార్టీ అధ్యక్షుడు చీదరాల. మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల ప్రణాళికలపై అవగాహన సదస్సు

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 27.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు గల జివిఆర్ ఫంక్షన్ హాల్ నందు నేడు మధ్యాహ్నం రెండు గంటల నుంచి పినపాక, కరకగూడెం, మణుగూరు, అశ్వాపురం మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులకు వికసిత గ్రామ పంచాయతీ ప్రణాళికల రూపకల్పనలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందని పినపాక ఎంపీడీవో కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన వెలువడింది. ఈ అవగాహన సదస్సులో ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సర్పంచులకి శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయిలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన,ఉపాధి హామీ పథకం సంస్కరణలు, ఉపాధి హామీ పథకం మార్గదర్శకాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు , అధికారులు నిర్ణీత సమయానికి తప్పకుండా హాజరుకావాలని కోరారు.

# 4వ వార్డు లో జరిగిన "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 27;**



మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి టిడిపి కార్యక్రమం లో భాగంగా 4వ వార్డులో ప్రభుత్వ పథకాలు, పింఛన్లు లబ్ధిదారులకు అందిస్తున్న వివరాలను ఆశావాహులకు వివరిస్తూ సమస్యల పరిష్కారానికి భరోసా కల్పిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు తాటిపర్తి అవినాష్ రెడ్డి, కొమెర శివ, ఆవుల వెంకటేశ్వర్లు, తోటకూర దుర్గా, నాగినేని సాగర్, షేక్ అబ్దుల్లా, కొమెర అశోక్, ఉప్పుతోల్ల వెంకటేష్, కొమెర శ్రీను, కార్తీక్, మాచర్ల నిఖిల్,శైలు, రమణ,ముక్కంటి, ఆదర్శ్, శ్రీను, వెంకటరమణ మరియు 4వ వార్డ్ లోని నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మాచర్ల అటవీ శాఖ అధికారిపై విచారణకు ఆదేశాలు

**అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ విజయపై విచారణ జరపాలని ఆదేశాలు**
**ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 27;**

మాచర్ల అటవీశాఖ పరిధిలోని నగరవనం పథకంలో 60 లక్షలతో చేపట్టిన పనుల్లో అవకతవకలు గుర్తించటం జరిగింది. జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కల పెంపకంలోనూ నిధుల దుర్వినియోగం జరిగిందని వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామానికి చెందిన రామస్వామి ఇచ్చిన ఫిర్యాదుతో విచారణకు ఆదేశాలు జారీచేశారు. ఇప్పటికే బీట్ ఆఫీసర్ రాకేష్,మాచర్ల సెక్షన్ ఆఫీసర్ వెంకయ్యలు సస్పెండ్ చేశారు. నిధులు దుర్వినియోగంపై ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే విచారణ కమిటీని నియమించినట్లు తెలిపారు. నిధుల గోల్ మాల్ కి రేంజ్ ఆఫీసర్ విజయ ప్రధాన కారణమని విచారణలో గుర్తించారు. నగర వనంలో అవకతవకలు జరిగాయని విచారణాధికారులు నివేదిక ఇవ్వటం జరిగింది. మాచర్ల రేంజ్ ఆఫీసర్ విజయ పై తదుపరి విచారణ కోసం జిల్లా అటవీశాఖ అధికారి, విజిలెన్స్ బృందాలు నియమించినట్లు అధికారులు తెలిపారు.

# వైభవంగా శ్రీ అభయ గణపతి స్వామి నిమజ్జన ఊరేగింపు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 27 ద్వారకాతిరుమల**



ద్వారకాతిరుమలలో గణపతి నవరాత్రి వేడుకలు వైభవంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా సంత మార్కెట్ ఆశ్రమ వీధిలోని శ్రీ అభయ గణపతి స్వామి ఆలయం వద్ద గ్రామస్థుల సహకారంతో నిర్వహించిన నిమజ్జన ఊరేగింపు కన్నుల పండువగా సాగింది.ప్రత్యేకంగా అలంకరించిన పుష్ప వాహనంపై కొలువుదీరిన గణనాథుడు భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ఊరేగింపులో కోలాటం, యువతను ఉత్సాహపరిచిన డీజే నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గణపతి బప్పా మోరియా నినాదాలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల గుండా ఊరేగింపు కోలాహలంగా సాగింది.స్థానిక గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఎంపీడీవో కార్యాలయం నందు ప్రజావాణి కార్యక్రమం : ఎంపీడీవో సంకీం

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 27.**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు జరగబోవు ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపేందుకు అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో సంకీర్త్ అధికారులకు సూచించారు.ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలనే ఆశతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తుంటారని, అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా అధికారులు పనిచేయాలని తెలిపారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని, పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.అధికారులు సకాలంలో హాజరై ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంలో చొరవ చూపాలని కోరారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయడమే ప్రజావాణి ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

# పి.ఆర్.టి.యు మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 27.**

పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎన్నికల్లో పి.ఆర్.టి.యు. మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా వేర్పుల రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీకాంత్ ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి. భాస్కర్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram